## 134వ అధ్యాయం

# ١٣٤ - بَابُ اسْتِحْبَابِ إِعَادَةِ السَّلَامِ عَلَى مَنْ تَكَرَّرَ لِقَاؤُهُ عَلَى قُرْبٍ بِأَنْ دَخَلَ ثُمَّ خَرَجَ، ثُمَّ دَخَلَ فِي الْحَالِ، أَوْ حَالَ بَيْنَهُمَا شَجَرَةٌ وَنَحْوُهَا

# మాటిమాటికీ సలాం చేసుకుంటూ ఉండటం అభిలషణీయం. ఒకసారి సలాం చేసుకున్నాక లోపలికి వెళ్ళివచ్చినా లేక ఇరువురి మధ్య ఏదయినా వస్తువు అడ్డం వచ్చినా మళ్ళీ సలాం చేసుకుంటే మంచిది

٨٥٩ - عن أبي هُريرةَ رضيَ الله عنه في حَديثِ المُسيءِ صَلاَتَهُ أنهُ جاءَ فصلى، ثُمَّ جاءَ إلى النبيِّ ﷺ، فَسلَّمَ عَلَيْهِ، فَرَدَّ عَلَيْهِ السَّلامَ، فقال: «ارجِع فَصَلِّ، فإنَّكَ لَمْ تُصَلِّ» فَرَجَعَ فَصَلَّى، ثُمَّ جاءَ فَسَلَّمَ عَلى النَّبيِّ ﷺ، حَتى فَعَلَ ذلكَ ثَلاثَ مَرَّاتٍ. متفقٌ عليه.

859. హజ్రత్ అబూ హురైరా (రజి) అధ్వాన్నంగా నమాజ్ చేసిన ఒక వ్యక్తి గురించి తెలియజేస్తూ ఇలా అన్నారు : ఆ వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ఆయనకు సలాం చేశాడు. దైవప్రవక్త (సల్లం) అతనికి ప్రతి సలాం చేసి, "వెళ్ళి ఇంకోసారి నమాజ్ చెయ్యి. నువ్వసలు నమాజ్ చెయ్యలేదు" అన్నారు. ఆ వ్యక్తి వెళ్ళి తిరిగి నమాజ్ చేశాడు. నమాజ్ చేసుకొని వచ్చి దైవప్రవక్త (సల్లం)కు మళ్ళీ సలాం చేశాడు. (దైవప్రవక్త (సల్లం) అతనికి ప్రతి సలాం చేసి మళ్లీ నమాజ్ చేయమని ఆదేశించారు). ఆ వ్యక్తి ఆ విధంగా మూడుసార్లు చేశాడు.

*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

కొద్ది కొద్ది సేపటికి సలాం చేసుకుంటూ ఉండాలని పై హదీసు ద్వారా నిరూపించ బడింది. ఈ విషయాన్నే గ్రంథకర్త సదరు అధ్యాయానికి శీర్షికగా పెట్టారు.

860. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరయినా తమ సోదరుణ్ణి కలుసు కున్నప్పుడు అతనికి సలాం చేయాలి. ఆ తర్వాత తమ మధ్య చెట్టు, గోడ, రాయి (లాంటిది) అడ్డు వచ్చి తిరిగి కలుసుకుంటే మళ్ళీ (ఇంకోసారి) సలాం చేసుకోవాలి. (అబూ దావూద్)

٨٦٠ ـ وعنه عَنْ رسولِ اللهِ ﷺ قال: «إذا لقِيَ أَحَدُكُمْ أَخاه، فَلْيُسَلِّمْ عَلَيْهِ، فَإِنْ حَالَتْ بَيْنَهُمَا شَجَرَةٌ، أَوْ جِدَارٌ، أَوْ حَجَرٌ، ثُمَّ لَقِيَهُ، فَلْيُسَلِّمْ عَلَيْهِ» رواه أبو داود.

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)*